## డ్యాన్స్ కార్యక్రమాలకు అనుమతి తప్పనిసరి

**పరవాడ:** పుట్టిన రోజు వేడుకలు, వివాహది శుభ కార్యక్రమాల్లో డ్యాన్స్ బేబీ డ్యాన్స్, రేలారే రేలా, సాంఘిక నాటకాల నిర్వహణకు స్టేజ్, మైక్‌లకు అనుమతులు మంజూరు చేయడం సాధ్యం కాదని పరవాడ సీఐ పి.ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ దేవత పండగలకు మాత్రమే స్టేజ్, మైక్‌లకు అనుమతులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. పోలీసుల అనుమతి లేకుండా స్టేజ్, మైక్‌లు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.










# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**• ఎమ్మెల్యే అదీప్‌రాజ్**

**అగనంపూడి:** ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. 85వ వార్డు లంకెలపాలెంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. వలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు ప్రతీ ఇంటికి వెళ్లి వ్యక్తిగత, ప్రజా సమస్యలు తెలుసుకుంటారని చెప్పారు. వాటి పరిష్కారానికి కూడా చర్యలు చేపడతారని చెప్పారు. 11 రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందివ్వడం ద్వారా పథకాల లబ్ధికి అడ్డంకులు తొలగనున్నాయన్నారు. కార్యక్రమంలో సీఈసీ సభ్యుడు పైలా శ్రీనివాసరావు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణ, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాద్, 79వ వార్డు ఇన్‌చార్జి అప్పికొండ మహాలక్ష్మినాయుడు, జగనన్న సురక్ష కార్యక్రమం ఇన్‌చార్జి కొటాన రాము, పెందుర్తి నియోజకవర్గ బీసీ అధ్యక్షుడు కింతాడ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

# థ్యాంక్యూ సీఎం సార్

**సింహాచలం:** ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన ప్రతీ హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని 95వవార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు అన్నారు. మూడో విడత వైఎస్సార్ ఆసరా నగదు ఖాతాల్లో జమ అయిన సందర్భంగా వరలక్ష్మినగర్‌లో శుక్రవారం మహిళలతో కలిసి సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి ముమ్మన క్షీరాభిషేకం చేశారు. థ్యాంక్యూ సీఎం సార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారన్నారు. కార్యక్రమం సీవో కనకరత్నం, వైఎస్సార్‌సీపీ నాయకులు గంట్ల నరసింహమూర్తి, బొడ్డు దేముడుబాబు, అప్పికొండ రాంబాబు, గంట్ల లక్ష్మి, గోపాల్, భాగ్యలక్ష్మి, రమణమ్మ పాల్గొన్నారు.



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ముమ్మన

## జగనన్న సురక్షను విజయవంతం చేయండి

**పరవాడ:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేయడానికి సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని నియోజకవర్గ జగనన్న సురక్ష కన్వీనర్ కొటాన రాము సూచించారు. మండలంలోని వాడచీపురుపల్లి, ముత్యాలమ్మపాలెం, నాయుడుపాలెం గ్రామాల్లో శుక్రవారం జగనన్న సురక్ష పై నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు 11 సేవలు ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. సదస్సుల్లో ఎంపీపీ పైల వెంకటపద్మ లక్ష్మి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు, లంకెలపాలెం పీఏసీఎస్ చైర్మన్ బురద రాజు, వైస్ ఎంపీపీ బి.అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, మండల జేసీఎస్ కన్వీనరు వెన్నల సన్యాసిరావు, సర్పంచులు కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య, చింతకాయల సుజాతముత్యాలు, ఎంపీటీసీలు గెడ్డం పుష్పా చంద్రారావు, దేవిరవి, కోఆప్షన్ సభ్యుడు మైలపల్లి అప్పన్న, నాయకులు పైల అప్పలనాయుడు, కూండ్రపు తాతాజీ, బండారు కృష్ణబాబు, ఉమామహేశ్వరి, యమహ నాయుడు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణమయ్య సంకీర్తన జయంతి



కృష్ణమయ్య విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

**సింహాచలం:** ఆషాడ ద్వాదశిని పురస్కరించుకుని సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శుక్రవారం కృష్ణమయ్య(శ్రీకాంతకృష్ణమాచార్యు) సంకీర్తనల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆలయ బేడా మండపంలోని కృష్ణమయ్య విగ్రహం వద్ద దేవస్థానం అర్చకులు ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. విశేషంగా హారతులిచ్చారు. కృష్ణమయ్య రచించిన వచన సంకీర్తలను స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ ఆలపించారు. దేవస్థానం ఏఈవో భ్రమరాంబ, సూపరింటెండెంట్ పాలూరి నరసింగరావు పాల్గొన్నారు.

## రేపు ఉచిత వైద్య శిబిరం

**సింహాచలం:** గిరిప్రదక్షిణను పురస్కరించుకుని ఆదివారం నగరంలోని ఆయుష్మాన్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పాత గోశాల జంక్షన్ వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు సీఈవో కర్రి స్వామి తెలిపారు. 24 గంటల పాటు భక్తులకు వైద్య సేవలు, మందులు అందించడం జరుగుతుందన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## నాడు-నేడు పనుల పరిశీలన

**సింహాచలం:** జీవీఎంసీ 97వవార్డు శాంతిపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరుగుతున్న నాడు-నేడు పనులను శుక్రవారం 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, 97వవార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మెంటి మహేష్ పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

## నేడు పరవాడలో 'సురక్ష' ప్రారంభం

**పరవాడ:** పరవాడ సంతబయలులో శనివారం ఉదయం 9 గంటలకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ప్రారంభిస్తారని మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు చెప్పారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించాలని నిరసన

**పరవాడ:** విద్యుత్ చార్జీలను తగ్గించాలని సీపీఎం జిల్లా నాయకుడు వి.వి. రమణ డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో పరవాడ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. రమణ మాట్లాడుతూ ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి తోడు స్మార్ట్ మీటర్ల పేరుతో మరింత దోపిడీ జరుగుతుందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుల పి.డి.నాయుడు, లోహిత, వెంకటరమణ, సీఐటీయూ ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.
















